ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి -01 సంచిక - 220 మంగళవారం 02 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## జగన్ కేసుల విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందని సుప్రీం కోర్టు సిబిఐకి ప్రశ్న..?



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ,ఏప్రిల్ 01:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.జగన్ అక్రమాస్తుల కేసులో జాప్యంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. కేసులో జాప్యంపై కారణాలు చెప్పాలని కోరింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో చెప్పాలని సీబీఐని ఆదేశించింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ వేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. డిశ్చార్జ్ పిటిషన్ల వల్ల జాప్యం అవుతోందని కోర్టుకు సీబీఐ న్యాయవాది తెలిపారు.రాజకీయ కారణాలతో విచారణ ఆలస్యం కాకూడదని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. సీఎం అన్న కారణంగా విచారణ జాప్యం కావొద్దని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. విచారణ ప్రక్రియ వేగంగా జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ రద్దు, మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లు కలిపి విచారిస్తామని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఆగస్టు 5 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది. రఘురామకృష్ణరాజు రెండు పిటిషన్లు దాఖలు చేసారు. ఒకటి కేసుల విచారణ ఆలస్యం గురించి.. మరొకటి కేసుల విచారణ ఇతర రాష్ట్రానికి తరలించాలని. రఘురామ పిటిషన్ల పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ నిర్వహించింది. రెండు పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపింది. రెండు పిటిషన్లపై రిప్లైకి సీఎం జగన్ మరింత సమయం కోరారు. తదుపరి విచారణ ఆగస్ట్ 5 కి వాయిదా వేసింది.అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్పై ఉంటూ వస్తున్నారు. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ దాఖలు తరువాతే ఎంపీ రఘురామను అరెస్ట్ చేసి సీఐడీ కస్టోడియల్ టార్చర్ చేసింది. జగన్ బెయిల్ రద్దుపై సరైన విధంగా సీబీఐ స్పందించలేదు. సీబీఐ రిప్లైతో జగన్ బెయిల్ రద్దు పిటిషన్ను హైకోర్టు తోసిపుచ్చింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రఘురామ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నేర తీవ్రతను గుర్తించి జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టును రఘురామ కోరారు.ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరుగుతోందని పిటిషన్లో రఘురామ పేర్కొన్నారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్పై ఉన్న జగన్... ట్రయల్ కోర్టు ముందు హాజరుకాకుండా శాశ్వత మినహాయింపు పొందారని పిటిషన్లో రఘురామ పేర్కొన్నారు. కేసు దర్యాప్తు ప్రారంభం అయ్యి పదేళ్లయినా.. అభియోగాల నమోదు జరగకపోయినా.. దర్యాప్తు సంస్థ సంతోషంగా మౌనంగా ప్రేక్షక పాత్ర పోషిస్తోందని పిటిషన్లో ఆరోపించారు. ఇవే విషయాలను తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లో పేర్కొన్నప్పటికి... పరిగణనలోకి తీసుకోకుండా కొట్టివేసిందని రఘురామ తెలిపారు. తదుపరి విచారణలో ఏం జరుగుతుందన్నదానిపై జగన్ కేసులు ఎంత వేగంగా విచారణ జరుగుతాయన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు.. కడప బరిలో షర్మిల..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 01:** ఏపీలో ఎన్నికల రాజకీయం కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే మూడు పార్టీల ఎన్డీఏ కూటమి తమ అభ్యర్థులను ఖరారు చేసింది. వైసిపి తమ అభ్యర్థుల జాబితా పూర్తి చేసింది. వామపక్షాలతో కలిసి కూటమిగా ఎన్నికల బరిలో దిగుతున్న కాంగ్రెస్ తమ ఎంపీ అభ్యర్థులను ఫైనల్ చేసింది. షర్మిల పోటీ చేసే స్థానం పైన కాంగ్రెస్ క్లారిటీ ఇచ్చింది.ఏపీలో ఎన్నికల రాజకీయం పతాక స్థాయికి చేరింది. జగన్ ఓటమి లక్ష్యంగా బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు కూటమిగా బరిలోకి దిగాయి. కూటమి నుంచి రెండు అసెంబ్లీ స్థానాలు మినహా అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. వైసిపి మొత్తం 25 ఎంపీ, 175 అసెంబ్లీ స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారం ప్రారంభించాయి. ఏపీలో కాంగ్రెస్ వామపక్షాల కూటమి పొత్తులో భాగంగా ఎవరైనా సీట్లు పోటీ చేయాలనే దానిపైన ఒక అంచనాకు వచ్చాయి. కాంగ్రెస్ పోటీ చేసే ఎంపీ అభ్యర్థుల జాబితా పైన పార్టీ నాయకత్వం కసరత్తు చేసింది. పలు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.పిసిసి చీఫ్ షర్మిల పోటీ చేసే స్థానం పైన కాంగ్రెస్ నాయకత్వం స్పష్టత ఇచ్చింది. కడప ఎంపీగా షర్మిల పోటీ చేయనున్నారు. వైసిపి నుంచి అవినాష్ రెడ్డి ఇప్పటికే బరిలోకి దిగారు. వైఎస్ కుటుంబంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు.. అవినాష్ లక్ష్యంగా వివేక హత్యలో ఎదురవుతున్న ఆరోపణల నడుమ ఇప్పుడు కడపలో అవినాష్ వర్సెస్ షర్మిల పోరు ఆసక్తికరంగా మారుతుంది. టిడిపి నుంచి ఇప్పటికే భూపేష్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. చివరి నిమిషంలో మార్పులు జరిగితే జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డి కడప ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం కనిపిస్తుంది. ఇక కాంగ్రెస్ ఖరారు చేసిన అభ్యర్థుల జాబితాలో రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు, బాపట్ల నుంచి జెడి శీలం, కాకినాడ నుంచి పల్లంరాజు పోటీ చేయనున్నారు.అనకాపల్లి నుంచి వేగి వెంకటేష్, విశాఖ నుంచి సత్యారెడ్డి, ఏలూరు నుంచి లావణ్య, రాజంపేట నుంచి నజీర్ అహ్మద్, హిందూపురం నుంచి షాహిన్, చిత్తూరు బరిలో చిట్టిబాబు పేర్లు ఖరారు అయ్యాయి.




కాగా పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఆయన ప్రచారానికి పరిమితం కానున్నారు. మరో ఎనిమిది ఎంపీ స్థానాలు, 58 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీంతో ఇప్పుడు షర్మిల పోటీ చేస్తున్న కడప ఎంపీ స్థానం పైనే రాజకీయంగా ఉత్కంఠ పెరుగుతుంది.

## రాజకీయ స్వార్థం కోసం జగన్ పింఛనర్ల పొట్ట కొట్టారు.!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 01:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మండిపడ్డారు టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు. రాష్ట్రంలో పింఛనర్లకు నగదు ఇవ్వకపోవడంపై ఆయన స్పందించారు. రాజకీయ స్వార్థం కోసం సీఎం జగన్..పింఛనర్ల పొట్టకొట్టారని.. జనసేన బీజేపీ టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రూ.4 వేల పింఛన్ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ రెండు పింఛన్ అందనివారికి.. తమ ప్రభుత్వం రాగానే కలిపి చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు. గద్దె దిగుతూ కూడా జగన్ పైశాచికంగా వ్యవహరిస్తున్నారని.. టీడీపీ నేతలు కలెక్టర్లను కలిసి పింఛన్ సొమ్ము అందేలా చొరవ చూపాలని చంద్రబాబు ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ జగన్ రూ.13 వేల కోట్లను కాంట్రాక్టర్లకు చెల్లించారని.. ఎవరెవరికి ఎన్ని బిల్లులు ఇచ్చారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి వచ్చాక కూడా వాలంటీర్ల వ్యవస్థను ప్రకటిస్తామని చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. వాలంటీర్లకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి మంచి జీతం వచ్చేలా చేస్తామని ఆయన వెల్లడించారు. కాగా.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏపీలో వాలంటీర్ల విధులపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. పింఛన్లు సహా నగదు పంపిణీని వాలంటీర్లతో చేయించొద్దని ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. ఎన్నికల కోడ్ కారణంగా వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేయరని .. లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి నగదు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

## ఆర్బీఐకి 90 ఏళ్లు.. 90 రూ" నాణెం విడుదల చేసిన ప్రధాని మోదీ.!



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:** భారతదేశంలో అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను పర్యవేక్షించే సెంట్రల్ బ్యాంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మరో కీలక మైలురాయి చేరుకుంది. కేంద్ర బ్యాంకు సేవలు ప్రారంభమై 90 ఏళ్లు పూర్తయ్యాయి.ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఇతర ఆర్బీఐ సభ్యులు పాల్గొన్నారు.ఆర్‌బీఐ 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక రూ.90 విలువ గల నాణేన్ని ఆవిష్కరించింది. దీన్ని 99.99% స్వచ్ఛమైన వెండితో తయారు చేశారు. 40 గ్రాములున్న ఈ స్మారక నాణెం తొమ్మిది దశాబ్దాల ఆర్బీఐ గొప్ప చరిత్ర, విజయాలను సూచిస్తుంది.

## సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన టిడిపి జనసేన నేతలు.!

**ఆంధ్ర ప్రగతి/సత్యసాయి జిల్లా, ఏప్రిల్01:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ఎన్నికల సమయంలో మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర నిర్వహిస్తున్నారు. ఐదో రోజుకు చేరిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర.. నేడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొనసాగుతోంది.. వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తున్న సీఎం జగన్.. వారి సమస్యలను అడిగితెలుసుకుంటున్నారు.. ఇదే సమయంలో విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.. మరోవైపు.. ఇతర పార్టీలకు చెందిన నేతలకు కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానిస్తున్నారు. మేమంతాసిద్ధం బస్సుయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో పలువురు టీడీపీ, జనసేన పార్టీ నుంచి ఈ రోజు వైసీపీలో చేరారు.. సంజీవపురం స్టే పాయింట్ వద్ద సీఎం వైఎస్ జగన్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి.. పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నేత వేణుగోపాల్, జనసేన నియోజకవర్గ నేత తిరుపతేంద్ర, పుట్టపర్తి టీడీపీ మండల నేత కె పెద్దన్న, వెంకటస్వామి సహా పలువురు నేతలను సైకిల్ దిగి ఫ్యాన్ కిందకు వచ్చారు.. ఇక, పుట్టపర్తి నియోజకవర్గ అమడగూరు మండల మాజీ జెడ్పీటీసీ,



మాజీ ఎంపీపీ, పొట్ట పురుషోత్తం రెడ్డి, పొట్ట మల్లిఖార్జున రెడ్డి సహా మరికొందరు నేతలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానించారు సీఎం వైఎస్ జగన్.. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉష శ్రీ చరణ్.. వైసీపీ అభ్యర్థులు, నేతలు పాల్గొన్నారు.

## ఏపీలో పింఛన్ల పంపిణీపై రాజకీయ రగడ..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 01:** ఏపీలో వాలంటీర్ వార్ నడుస్తోంది. వాలంటీర్ వ్యవస్థపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా, వాలంటీర్లు ఇంటికెళ్లి పెన్షన్ ఇవ్వొద్దంటూ సెర్ప్ కీలక ఉత్తర్వులు జారీ చేయడంతో.. రాజకీయం మరింత వేడెక్కింది. అవ్వా-తాతలపై చంద్రబాబు కక్ష కట్టారని వైసీపీ నేతలు నిప్పులు కక్కుతుంటే.. వాలంటీర్లతో రాజకీయం చేస్తున్నారని మండిపడుతున్నారు. టీడీపీ నాయకులు.ఏపీలో వాలంటీర్ వార్ నడుస్తోంది. వాలంటీర్ వ్యవస్థపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా, వాలంటీర్లు ఇంటికెళ్లి పెన్షన్ ఇవ్వొద్దంటూ సెర్ప్ కీలక ఉత్తర్వులు జారీ చేయడంతో.. రాజకీయం మరింత వేడెక్కింది. అవ్వా-తాతలపై చంద్రబాబు కక్ష కట్టారని వైసీపీ నేతలు నిప్పులు కక్కుతుంటే.. వాలంటీర్లతో రాజకీయం చేస్తున్నారని మండిపడుతున్నారు టీడీపీ నాయకులు.. వీటన్నింటి మధ్య.. ఆంధ్రప్రదేశ్‌లో ఒకటో తేదిన ఇంటికే వచ్చే పెన్షన్ లబ్ధిదారులకు ఇంకా అందలేదు.వాలంటీర్లు వైసీసీకి పనిచేస్తున్నారంటూ ఈసీకి ఫిర్యాదులు అందడంతో.. ఇకపై ఎలక్షన్ విధుల్లోను, ప్రభుత్వ పథకాల పంపిణీను వాలంటీర్లు పాల్గొనొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది ఈసీ. దీంతో ఒకటో తేదినే అందాల్సిన పింఛన్ ఈనెల 3న పంపిణీ చేయనున్నారు.. ఇప్పటి వరకూ ఇళ్ల దగ్గర ఇచ్చే పెన్షన్.. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గ్రామ, వార్డు సచివాలయాల్లో అందజేయనున్నారు.వాలంటీర్లు వైసీసీకి పనిచేస్తున్నారంటూ టీడీపీ నేతలు పెద్ద ఎత్తున ఈసీకి ఫిర్యాదు చేయడంతో వాలంటీర్లు ఎలక్షన్ విధుల్లో, ప్రభుత్వ పథకాల పంపిణీలో పాల్గొనొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది ఈసీ. లేటెస్ట్‌గా పెన్షన్ విషయంలోనూ సెర్ప్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటికెళ్లి పెన్షన్ ఇవ్వొద్దంటూ ఆదేశించింది. ప్రతి ఒక్కరూ గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పెన్షన్ తీసుకోవాలని సూచించింది. దీంతో టీడీపీ నేతలపై మాటల యుద్ధానికి దిగారు వైసీపీ నేతలు.ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పుణ్యమాని అవ్వా-తాతలు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కత్తి కట్టారని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాలంటీర్లు నగదు పంపిణీ చేయరని సజ్జల చెప్పారు. ఇంటింటికీ కాకుండా సచివాలయం దగ్గరకు వెళ్ళి పెన్షన్ తీసుకోవాలన్నారు. చంద్రబాబు పుణ్యమాని అవ్వా-తాతలు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు సజ్జల. వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కత్తి కట్టారని మండిపడ్డారు.వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సైతం చంద్రబాబుపై మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థను ఆపి పేదల కడుపు కొట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందంటూ విమర్శలు గుప్పించారు.వైసీపీ నేతల మాటలపై ఇటు టీడీపీ సైతం కౌంటర్ ఎటాక్‌కి దిగింది. వాలంటీర్లను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు అచ్చెన్నాయుడు. పెన్షన్ల విషయంలో కావాలనే రాజకీయం చేస్తున్నారని ఫైరయ్యారు. అచ్చెన్నాయుడుతో పాటు బోండా ఉమా సైతం వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు కక్కారు. పెన్షన్‌దారులను ఇబ్బంది పెడుతున్నది జగన్ ప్రభుత్వమే అంటూ విమర్శలు గుప్పించారు. పెన్షన్ పేరుతో రాజకీయాలు చేయొద్దంటూ వార్నింగిచ్చారు.మొత్తంగా ఏపీలో వాలంటీర్ వ్యవస్థతోపాటు పెన్షన్ల పంపిణీ విషయంలోనూ రాజకీయ రచ్చ నడుస్తోంది.



# ఎన్. కొత్త పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా... శిల్పా రవి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్, ఏప్రిల్ 01:** నంద్యాల మండల పరిదిలోని ఎన్. కొత్త పల్లి గ్రామంలో కక్షా రాజకీయాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనేలా, గ్రామాభివృద్ధి జరిగేలా తాను బాధ్యత వహిస్తానని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. నంద్యాల మండలంలోని ఎన్. కొత్త పల్లి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో శిల్పా రవి రెడ్డి కి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎన్నికల సందర్భంగా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగించారు.నంద్యాల మండలంలో దేవుని మూలగా భావిస్తున్న ఎన్. కొత్త పల్లి గ్రామం నుండి ప్రతిసారి సాంప్రదాయంగా, అనవాయితీగా ఎన్నికల ప్రచారాన్ని చేపడుతూ అఖండ విజయాన్ని సాధిస్తున్నామని తెలిపారు. అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఎన్. కొత్త పల్లి గ్రామం నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టామని, రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి సాధించేందుకు తమ ప్రయత్నాలను కొందరు స్వాగతించక అభివృద్ధిని అడ్డుకోవడంతో చట్టు ప్రక్కల గ్రామాలతో పోల్చితే కొంత వెనుకబడి పోయామని తెలిపారు. దీనికంతటికీ కారణం గ్రామస్తులకు తెలుసన్నారు. అయితే గ్రామాభివృద్ధి తన బాధ్యతగా చివరి రెండు సంవత్సరాల కాలంలో గ్రామంలో వివిధ అభివృద్ధి





కార్యక్రమాలకు సంబంధించి 3.5 కోట్ల మేర అభివృద్ధి చేశామని తెలిపారు. రానున్న కాలంలో గ్రామంలో మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు. గ్రామంలో కక్షా రాజకీయాలకు తావులేకుండా ఉండేదుకు తాను బాధ్యత వహిస్తానని, గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, గ్రామంలో నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే కొత్తపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా చేస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడు వాలంటీర్ వ్యవస్థపై కక్ష కట్టి నేడు అవ్వా తాతలకు, దివ్యాగులైన అన్నా తమ్ముల్లకు, అక్కా చెల్లెమ్మలకు, వితంతువులైన అక్కా చెల్లెమ్మలకు ఇంటి వద్దకే అందించే పెన్షను పంపిణీ చేయకూడదని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాధులు చేయించి అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యలన్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ప్రజలకు సేవలను అందించాలంటే రాష్ట్రంలో జగనన్నను గెలిపించాలని, నంద్యాలలో ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వర రెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, కొత్తపల్లె వైసీపీ నాయకులు కృతుంగ నరేంద్ర, బాలవెంకట రెడ్డి, ఎంపీటీసీ హరినాద్ రెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, బొజ్జ శేఖర్ రెడ్డి, తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, తాతిరెడ్డి సూర్యచంద్రారెడ్డి, బ్రహ్మయ్య, రాజులు పాల్గొన్నారు.

# గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా ఫించన్ల పంపిణీపై రివైజ్డ్ మార్గదర్శకాలు ఇస్తాం

**- వడ గాల్పులపపై ప్రజలకు ముందుగానే తగిన హెచ్చరికలు జారీ చేయండి**

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** రాష్ట్రంలో వివిధ ఫించన్ల పంపిణీకి సంబంధించి వెంటనే(సోమవారం రాత్రికి) సవరించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి ఫించన్లు పంపిణీ,వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు,తాగునీరు, ఉపాధి హామీ పనులు,విద్యుత్ సరఫరా పరిస్థితలు తదితర అంశాలపై ఆయన జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, సంబంధిత అధికారులు సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి గ్రామ, వార్డు సచివాలయాలు ఇతర ఉద్యోగుల ద్వారా ఫించన్ల పంపిణీకి సంబంధించి సోమవారం రాత్రికి సవరించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఫించన్లను ఏవిధంగా పంపిణీ చేయాలనే దానిపై వివిధ జిల్లాల కలెక్టర్లు,రాష్ట్ర స్థాయి అధికారుల నుండి అభిప్రాయాలు తీసుకున్నారు. ఎండ వేడిమి, వడగాల్పులు అధికం అవుతున్న నేపధ్యంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను,జిల్లా కలెక్టర్లను సిఎసి జవహర్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులను ఉ.10.30 గం.లోపు పూర్తి చేసేలా, కూలీలు పనిచేసే చోట్ల తాగునీరు, తగిన నీడ ఉండే విధంగా చూడడం తోపాటు మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పాఠశాలలకు ఎలాగు ఒంటిపూట బడులు జరుగుతున్నందున విద్యాశాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దీనిపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ స్పందించి ఉ.7.40గం.ల నుండి 12.30గం.ల వరకు తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఇప్పటికే సర్కులర్ జారీ చేశారని వివరించారు. వడగాల్పులపై ప్రజలకు ముందుగానే తగిన హెచ్చరికలు జారీ చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.

# వాలంటరీ వ్యవస్థ పై కక్షగట్టిన చంద్ర బాబుకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు: ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** పెన్షన్‌ను ఇంటి వద్దకు అందించే వాలంటరీ వ్యవస్థ పై కక్ష గట్టిన చంద్రబాబు నాయుడు కు, టీడీపీ నాయకులకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 6వ వార్డు పరిధిలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో ఈ వార్డులో ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అందించిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించడం జరిగిందన్నారు. సోమవారం చేపట్టిన ఎన్నికల ప్రచారం లో అడుగడుగునా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి పోచా బ్రహ్మానం దరెడ్డి లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ సంప్రదాయ పద్ధతిలో హారతులతో స్వాగతాలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఎన్నికలకు దేవుని మూలగా భావించే 6వ వార్డు నుండి ఎన్నికల ప్రచారం చేయడం, విజయం సాధించడం జరుగుతు ందని తెలిపారు. గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా 6వ వార్డులో ప్రతి గడప తిరిగామని ప్రతి ఒక్కరిని కలిసి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా కేటాయించిన నిధులను వార్డు అభివృద్ధికి వినియోగించడం జరిగిందన్నారు. దాదాపుగా ఈ వార్డులో చిన్న చెరువు కట్ట ప్రాంతంలో కోటి 20 లక్షలతో అత్యాధునిక పార్క్ ను, అలాగే



జిమ్ ను, వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలను కల్పించామని తెలిపారు. గత 55నెలలుగా ఒకటవ తేదీన నే పెన్షన్ అందుకొంటున్న అవ్వ,తాతలు, దివ్యాంగులైన అక్కా చెల్లెలు, అన్నదమ్ములు, వితంతువులైన అక్కా చెల్లెలు నేడు చంద్రబాబు చేసిన కక్షపూరితమైన వ్యవహారంతో సకాలంలో పెన్షన్ అందుకోలేని పరిస్థితి నెలకొన్నది అన్నారు. నా మనవడు మనవరాలు ఒకటవ తేదీన ఇంటికే పెన్షన్ తీసుకువస్తారని ఎదురుచూస్తున్న అవ్వ తాతలకు వీరి వ్యవహారంతో నిరాశ మిగిలిందని , ఇది వారిని ఎంతో బాదిస్తుందన్నారు. పెన్షన్లు ఇంటి వద్దకు అందించే వాలంటరీ వ్యవస్థ పై కక్ష కట్టి న చంద్రబాబు నాయుడు అతని అనుచరులతో పార్టీ నాయకులతో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయించారని అన్నారు. వాలంటరీ వ్యవస్థ పై కుల్లు , కక్షతో వ్యవహరిస్తున్న



చంద్రబాబు నాయుడు, టిడిపి నాయకులకు రానున్న కాలంలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. పేదలైన అవ్వ తాతలకు, దివ్యాంగులకు, వితంతువుల పొట్ట కొట్టిన పరిస్థితి నేడు ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సాయంతో నెల అంతా గడిపే పరిస్థితి ఉండేదని, నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. లబ్ధి దారులందరికి సకాలంలో పెన్షన్ అందకపోతే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనడం తప్పదన్నారు. రాను ఎన్నికల్లో రాష్ట్రంలో అలాగే నంద్యాలలో నూటికి నూరు శాతం వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఖచ్చితంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం పీఠం అధిరోహించడం తధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్ మాజీ కౌన్సిలర్ భీమనపల్లి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# వేసవి ఉష్ణోగ్రతపై అప్రమత్తంగా ఉండండి

**- వడదెబ్బ తగలకుండా స్వీయ జాగ్రత్తలు పాటించండి**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** రోజురోజుకు వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉంటూ స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వడదెబ్బ నివారణ చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి, డిఆర్ఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి రాహూల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరు స్వీయ జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న ప్రదేశాలలో చలువ పందిళ్ళు వేయాలన్నారు. అలాగే గుర్తించిన ప్రదేశాల్లో చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. అకస్మాత్తుగా వడదెబ్బకు గురైన బాధితులకు అత్యవసర వైద్యం అందించేందుకు పట్టణంలో ప్రధాన




కూడళ్లలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వడదెబ్బకు గురైన వారికి చికిత్స అందించేందుకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి అత్యవసర మెడిసిన్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథక కింద పనులు చేపట్టే ప్రదేశాలలో షెడ్ నెట్స్, తాగునీటి సదుపాయం కల్పించాలని డ్వామా పిడిని ఆదేశించారు. గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని తాగునీటి సదుపాయం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో విద్యుత్ కొరత ఏర్పడకుండా నిరంతర విద్యుత్తును సరఫరా చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులని ఆదేశించారు.

## ఉగాది ఉత్సవాల్లో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోండి

**- గ్రామాల్లో జరిగే ఉగాది ఉత్సవాల్లో ఎన్నికల నిబంధనలు పాటించండి**

**- నందవరం చౌడేశ్వరి ఆలయంలో ఉగాది ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 01:** క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ పరిధిలోని దేవాలయాల్లో జరిగే ఉగాది ఉత్సవాల్లో ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలు, కార్యక్రమాలు నిర్వహించకుండా ఎన్నికల నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉగాది ఉత్సవాలలో తీసుకునే ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, డిఆర్ఓ పద్మజ, నందవరం దేవస్థానం ఈవో కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా గ్రామాల్లో జరిగే ఉగాది ఉత్సవాల్లో ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలు, కార్యక్రమాలకు అవకాశం ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ పరిధిలోని దేవాలయాలలో జరిగే సాంప్రదాయ ఉత్సవాలన్నీ ఎన్నికల కోడ్ నియమ నిబంధనలను అనుసరించే జరిపించాల్సి ఉంటుందన్నారు. కేవలం భక్తి పూర్వకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ మోహన్ ను ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో జరిగే క్రీడా పోటీలు, బండలాగుడు పోటీలు, ఇతర పోటీలు నిర్వహించరాదని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నందవరం చౌడేశ్వరి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి.నందవరం చౌడేశ్వరి ఆలయంలో జరిగే ఉగాది ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తెలపకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని జాయింట్ కలెక్టర్ దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కామేశ్వరని ఆదేశించారు. బనగానపల్లె నుంచి పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించి పారిశుద్ధ పనులు ముమ్మరంగా చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. వేసవి దృష్ట్యా భక్తులకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూసుకోవాలన్నారు. దాదాపు లక్ష మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో ఆ మేరకు ఏర్పాటు చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## జనసేనలో చేరిన మండలి బుద్దప్రసాద్

**- అవనిగడ్డ నుంచే పోటీకి సంసిద్ధం**

**ఆంధ్ర ప్రగతి/గుంటూరు,ఏప్రిల్ 01:** మాజీ ఉపసభాపతి, టీడీపీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్ జనసేనలో చేరారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసే న అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో బుద్ధప్రసాద్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుద్ధప్రసాద్‌కు పవన్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ.. అవనిగడ్డలో తనను నిలబడాలని పవన్ కోరారని తెలిపారు. చంద్రబాబు కూడా దీనికి మద్దతు ఇచ్చారన్నారు. తనకు టికెట్ ఖాయం అయిందని.. ఈరోజు అధికా రికంగా తన పేరు ప్రకటిస్తారని వెల్లడించారు. ఐదేళ్లుగా ఏపీలో జరగని అరాచకం లేదని అన్నారు. వేలకోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. తెలుగు భాష అభివృద్ధికు తాము చేసిన కృషిని ఎన్నోసార్లు మెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని మండలి బుద్ధప్రసాద్ భావించారు. అయితే టీడీపీ – బీజేపీ పొత్తు లో భాగంగా అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించడం జరిగింది. దీంతో మండలి బుద్ధ ప్రసాద్ టీడీపీకి గుడ్‌బై చెప్పేసి జనసేన పార్టీలో చేరారు. ఏపీలో టీడీపీ – బీజేపీలతో పొత్తు కారణంగా జనసేన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే 19 అసెంబ్లీ స్థానాలకు, 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులతో జాబితా విడుదల చేసింది. ఇక మిగిలి ఒది అవనిగడ్డ, పాలకొండ స్థానాలు మాత్రమే. ఇప్పుడు మండలిరాకతోఆయన అవనిగడ్డలో పోటీచేసే అవకాశాలు ఉన్నాయి.



# ప్రకృతి ఆర్గానిక్ మిల్లెట్ ఫుడ్స్ ఫిదా అయినా డైరెక్టర్ సుకుమార్






**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** నంద్యాల పద్మావతి ఆర్చ్ ఎదురుగా వెంకటేశ్వర కాలేజ్ కి ఆపోజిట్ ప్రకృతి ఆర్గానిక్ మినిట్ ఫుడ్స్ పుష్ప టు యాగంటిలో జరిగే షూటింగ్‌కు ప్రకృతి ఆర్గానిక్ ఫుడ్స్ తెప్పించుకొని సుకుమార్ వారి సిబ్బంది మొత్తం ఫుడ్డు చాలా బాగుంది ఫిదా అయిపోయిన సుకుమార్ సినిమా సెట్ లో ఉన్న స్టాప్ మొత్తం నంద్యాల్లో మంచి ఫుడ్ ఉందని మంచి ఫుడ్డు అందిస్తున్నారని మిల్లెట్ ఫుడ్ అధినేత హరిణి అభినందించడమైనది ప్రకృతి ఆర్గానిక్ ఫుడ్స్ ఓనర్ ఉన్నతమైన చదువు చదువుకొని సాఫ్ట్వేర్ రంగంలో నెలకు లక్ష యాభై వేలు జీతం తీసుకుంటూ జాబు వదిలేసి ఫుడ్ కోర్స్ తీసుకొని మంచి ఫుడ్ అందియాలని జనాలకి ఆరోగ్యపరంగా ఉండాలని దృష్టిలో ఉంచుకొని మంచి ఫుడ్డు నంద్యాల ప్రజలకు అందించడం జరుగుతున్నది నంద్యాల ప్రజలు ఒక్కసారి ప్రకృతి ఆర్గానిక్ మిలేట్ ఫుడ్స్ సందర్శించండి.

# వైసీపీ పార్టీనీ వీడి 60 కుటుంబాలు గౌరు చరిత రెడ్డి గారి సమక్షంలో టిడిపిలో చేరిక...



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం, ఏప్రిల్ 01:**కల్లూరు అర్బన్ 34 వ వార్డ్ జంపాల శివయ్య నగర్ వైసీపీ పార్టీకి చెందిన ముఖ్యమైన కుటుంబాలు ఎరుకలి శివుడు, మంగల్ మదు,నరసింహ,తో 60 కుటుంబాలు వైసీపీ నీ వీడి గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ చరితమ్మ పసుపు కండువాలు కప్పి ఆహ్వానించి వారికి స్వాగతం పలికారు.పార్టీ లో చేరిన వారు గోవిందమ్మ సరోజ, గిడ్డమ్మ,పద్మ, లక్ష్మీ దేవమ్మ,ఆది లక్ష్మి, దీవనమ్మ, చేరారు. అర్బన్ వార్డ్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,జిల్లా కోశాధికారి మాదన్న, భాస్కర్ గౌడ్,నారాయణ గౌడ్, బిసన్న, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి అల్లూరు గ్రామంలో తితిదే ధార్మిక కార్యక్రమాలు

**- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**ఆంధ్ర ప్రగతి/ఉయ్యాలవాడ, ఏప్రిల్ 01:** ఉయ్యాలవాడ, అల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం నందు మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై మద్దయ్య స్వామిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆరికట్ల శివరామ కృష్ణారెడ్డి, శివరామ సుబ్బయ్య, తరిగోపుల ప్రతాప్ రెడ్డి, బుడ్డా శివ మోహన్ రెడ్డి, కృష్ణమోహన్, సుబ్బరామయ్యలు పాల్గొన్నారు.



# ఉగాది మహోత్సవాలను ఘనంగా నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉగాది మహోత్సవాలలో భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు దేవస్థానం, సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఉగాది మహోత్సవాలపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఎలాంటి చిన్న సంఘటనలకు తావివ్వకుండా... శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో కర్ణాటక నుండి వచ్చే కన్నడ భక్తులు వడదెబ్బకు గురి కాకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఎంట్రీ పాయింట్ నుండి శ్రీశైలం చేరే వరకు అవసరమైన అన్ని ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డియంహెచ్ఓను ఆదేశించారు. వెంకటాపురం నుంచి శ్రీశైలం వరకు వచ్చే పాదయాత్ర భక్తులకు అటవీ మార్గంలో గుర్తించిన



మార్గమధ్యములో 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. అలాగే వృద్ధులు, పిల్లలు, పాదయాత్రలో ఇబ్బందులు పడకుండా సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. ఎక్కడ చెత్తా చెదారం వుండకుండా పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకుకోవాలని డీపిఓను ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం,పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల దర్శన క్యూలైన్లు, లడ్డు ప్రసాద కౌంటర్లు తదితరాలపై దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ హటకేశ్వరం వద్ద వున్న దుకాణాలను వెనక్కి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని డిఎఫ్ఓను సూచించారు. భక్తులు క్యూలైన్లలో దూసుకోకుండా మెస్ ఎత్తును పెంచాలని దేవస్థానం ఈవోను ఎస్పీ సూచించారు. అలాగే క్యూలైన్లలో అధిక సంఖ్యలో సేవకులను ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైనంత నీరు, మజ్జిగ సరఫరా చేయించాలన్నారు.జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి కోసం దేవస్థాన పరిధిలో ఏర్పాటుచేసిన సింటెక్స్ ట్యాంకులలో భక్తులు స్నానాలు చేయకుండా త్రాగునీటికి వినియోగించేలా సేవకులను ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈవోను సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న దృష్ట్యా ఉద్యానవనాలు పార్కింగ్ ప్రదేశాల్లో చలువ పందిళ్లు విస్తృతంగా వేయాలన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా మొబైల్ టాయిలెట్లు, షవర్ బాతులు ఏర్పాటు చేయాలని ఈవో ను సూచించారు. భక్తులెవరూ బహిర్భూమికి వెళ్ళకుండా దేవస్థాన పరిపాలన సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హోటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారి దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని జెసి సూచించారు.అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉగాది ఉత్సవాల కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ.పద్మజ, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డి సి హెచ్ ఎస్ జఫ్ఫురుల, డిపిఓ మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ జవహర్ రెడ్డి , సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఎలక్షన్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్01:** రాష్ట్రంలో సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయకపోవ డానికి నిధుల కొరతే కారణంగానే ఎలక్షన్ కమిషన్ గాని తెలుగుదేశం కానీ కాదని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తారీకు నుంచే ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు . ? ఖజానాలో నిధులు లేకనే కదా .. ? 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధ ప్రాతిపదిగన



పింఛన్లు ఇంటి వద్ద పంపిణీ చేయడం సాధ్యం. కానీ జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్లే పింఛన్ దారులు , వాలంటీర్లు నష్టపోతున్నారని టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు 4000 పింఛను అందిస్తుందన్నారు . 1,35,000 మంది సచివాలయ సిబ్బంది , గ్రామ కార్యదర్శులు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లను ఒకటో తారీకు వారి ఇంటికి చేర్చేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని టిడిపి డిమాండ్ చేస్తుందన్నారు. సోమవారం (ఒకటవ) తేదీ సాయంత్రం లోపల పింఛన్లు ఇంటి వద్ద ఇవ్వకుంటే దీనికి బాధ్యతగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి సేర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి , సీఎం జగన్మోహన్ రెడ్డి పై ఎలక్షన్ కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.

# సామాజిక పింఛన్లు పంపిణీలో వికలాంగులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**- డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** సామాజిక పెన్షన్ల పంపిణీలో వికలాంగులకు ఇబ్బంది కలగకుండా మొదటగా వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేయాలని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అధికారులను కోరారు. స్థానిక నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్ లో ఉన్న డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటీ ద్వారా బిల్ కలెక్టర్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినప్పటికీ వికలాంగులకు మొదట ప్రాధాన్యత ఇచ్చేవారని, తర్వాత పోస్ట్ ఆఫీస్ లను కూడా ప్రభుత్వము పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినప్పుడు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కూడా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారని, అదేవిధంగా సచివాలయ సిబ్బంది కూడా వికలాంగులకు ఇబ్బంది పెట్టకుండా పెన్షన్లు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, పెరుగుతున్న ఎండల త్రివతను గుర్తులో పెట్టుకుని వికలాంగులకు ముందుగా పెన్షన్లు పంపిణీ చేయాలని, ఆయన కోరారు. అదేవిధంగా నంద్యాలలో దాదాపుగా 10 నుంచి 13 సచివాలయాలు మొదటి అంతస్తు పైన ఉన్నాయని, వృద్ధులు వితంతువులకు ఇబ్బంది కలుగుతుందని స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి మరియు అధికారుల దృష్టికి తీసుకునే పోయినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని,మొదటి అంతస్తులో ఉన్న సచివాలయాల దగ్గర వికలాంగులు మరియు వృద్ధులకు సచివాలయ సిబ్బంది క్రిందికి వచ్చి పింఛన్లు పంపిణీ చేసేలా



చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సలహాదారులు నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులపై పోలీసుల దాడులు సరైంది కాదు: సిపిఎం

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్01:** నంద్యాల పట్టణంలోని వ్యాపారస్తులపై ఇటీవల దాడులు చేసి వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేసి వాళ్ళ దగ్గర ఉన్న సొమ్మును తీసుకువెళ్లడం సి చేయడం సరైంది కాదని వెంటనే ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, లక్ష్మణ్, పి వెంకట లింగం లు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణానికి రోజువారీగా వేలాది మంది ప్రజలు నిత్యం తిరుగుతుంటారని ఉగాది రంజాన్ పండుగలు వస్తున్న సమయంలో వ్యాపారం బాగా జరిగి వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్లే సందర్భంలో వ్యాపారులు షాప్ లో డబ్బులు పెట్టుకుంటే దొంగల భయంతో ఇంటికి తీసుకెళ్లే మార్గంలో పోలీసులు చెక్ చేసి వ్యాపారుల దగ్గర ఉన్న సొమ్మును సీజ్ చేయడం అనేటువంటిది సరైనది కాదని వెంటనే తిరిగి ఇచ్చేయాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులపై నిఘా ఉంచాలని, అలా కాకుండా వ్యాపారుల పైన ప్రజల పైన ఇలాంటిదే దాడులు చేయడం సరైనది కాదని అన్నారు. వ్యాపారులకు సీజ్ చేసిన అమౌంటును తిరిగి జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలనివిజ్ఞప్తి చేశారు. వ్యాపారులు చేసిన బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాబోయే కాలంలో వ్యాపారులు చేసే పోరాటానికి సిపిఎం ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు.



# శాస్త్రవేత్త విలియం హార్వే సేవలు చిరస్మరణీయం

**- సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి**



**ఆంధ్ర ప్రగతి/డోన్, ఏప్రిల్ 01:**ఏప్రిల్ 01న రక్త ప్రసరణ వ్యవస్థ ను కనుగొన్న శాస్త్రవేత్త విలియం హార్వే జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఏప్రిల్ 01 న రక్త ప్రసరణ వ్యవస్థ ను కనుగోన్నశాస్త్రవేత్త విలియం హార్వే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.విలియం హార్వే ఏప్రిల్ 1, 1578 జన్మించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకుడయ్యాడు.ఈనాడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుండో చెప్పగలుగుతున్నారు. అదే 16 వ శతాబ్దం నాడయితే "మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విలియం హార్వేకు దక్కుతుంది. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు. ఈయన ప్రయోగాల ద్వారా రాబట్టిన ఫలితాలే ఈ వేళ కూడా రోగ నిర్ణయం చేయటానికి ఉపయోగపడుతున్నాయి.సమాజానికి సేవలు అందించిన మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# ఎన్నికల నియమావళిపై వ్యాపారస్తులకు అధికారులు అవగాహన కల్పించండి: ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** ఎన్నికల నియమావళి పై వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ఇతర ఉన్నత అధికారులను కలిసి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పై వ్యాపారస్తులకు అవగాహన కల్పించేందుకు సదస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యావత్ భారత దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు వాటిని పాటించాలని అది తప్పనిసరి అన్నారు. అయితే మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ లో ఉన్న అంశాల పై వ్యాపారస్తులకు సరైన అవగాహన లేకపోవడం ద్వారా గత కొన్ని రోజులుగా వ్యాపారస్తులలో ఆందోళనకర పరిస్థితి నెలకొన్నదన్నారు. వ్యాపారస్తులు నెలకొన్న పలు సందేహాలను నివృత్తి చేయాలని, అధికారులు వ్యాపారస్తులు మరియు అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని కోరామన్నారు. గత రెండు రోజుల క్రితం పట్టణంలో వ్యాపారస్తులు ధర్నాకు దిగారని, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ విషయాలను తన దృష్టికి తీసుకో రావడం జరిగిందని తెలిపారు. వీరందరి పక్షాన నేడు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులను కలిసి వివరించడం జరిగిందన్నారు. 95శాతం పైగా వ్యాపారస్తులు రాజకీయాలకు సంబంధం లేకుండా వ్యాపారం చేసుకునే వారని, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఎలా పాటించాలో వారికి అవగాహన లేదని, నిబంధనల ప్రకారం వ్యాపారం ఎలా చేసుకోవాలో ఎటువంటి పత్రాలు వారి వద్ద ఉండాలో, నగదు, వస్తువులను తీసుకువెళ్లాలంటే ఎటువంటి పత్రాలు వారి వద్ద ఉండాలో అనేక మైన సందేహాలను కలిగి ఉన్నారని, కాబట్టి అధికారులు వారికి అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

# అధికార పార్టీ వాళ్లకి వత్తాసు పలికే వారిపై చర్యలు తీసుకోవాలి

**- నిజంగా డబ్బు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి తప్ప... సామాన్య ప్రజలపై కాదు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** నంద్యాల పట్టణంలో రెండు రోజుల కిందట ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారం ముగించుకొని అందులో వచ్చిన డబ్బును ఇంటికి తీసుకుపోతున్న తరుణంలో వారిపై రైడ్ చేసి వారి దగ్గర నుంచి అక్రమంగా డబ్బు తరలిస్తున్నారని ఉద్దేశంతో వారిపై కేసులు నమోదు చేసి వారి దగ్గర నుంచి డబ్బు స్వాధీనం చేసుకోవడం సబవు కాదని నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నంద్యాల జిల్లా కలెక్టరేట్ సమీపంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నంద్యాల అనేది వ్యాపారానికి ప్రసిద్ధి అని ఇక్కడ రోజుకు కొన్ని లక్షలలో వ్యాపారం జరుగుతూ ఉంటుందని అటువంటి తరుణంలో వ్యాపారస్తులపై దాడి చేసి వారి డబ్బును సీజ్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారుప్రతిరోజూ పొద్దు న వ్యాపారాలు చేసుకోవాలనా వద్దా అని ప్రశ్నించారు. ఇంకా రెండు నెలలు ఎలక్షన్లకు టైం ఉందని వ్యాపారం వద్దు అంటే ఈ అధికార పార్టీ వాళ్లు వారికి నెలకు సరిపడా అంతా జీతాలు ఇస్తారా అని ప్రశ్నించారు కాబట్టి అధికార పార్టీ వాళ్లుకు కొమ్ముకాసి వారికి ఆర్థికంగా సహాయపడే వారిని , దొంగదారులలో డబ్బులను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి తప్ప వ్యాపారులపై కాదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి పార్లమెంట్ కో ఆర్డినేటర్‌గా అభిరుచి మధు నియామకం



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** నంద్యాల జిల్లా పార్లమెంట్ కో ఆర్డినేటర్ గా అభిరుచి మధు నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి విజయవాడలో అభిరుచిమధు కు జిల్లా పార్లమెంట్ కో ఆర్డినేటర్ గా బాధ్యత అప్పగిస్తూ నియామక పత్రం అందించారు. విజయవాడ నుంచి నంద్యాల పార్లమెంటులో వున్న పార్లమెంట్, ఏడు అసెంబ్లీ కన్వీనర్లు, కార్యకర్తలు, ముఖ్యకర్యకర్తలతో జూమ్ మీటింగులో అందరికీ తెలియజేశారు. జూమ్ మీటింగ్ లో ఆమె మాట్లాడుతూ.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కన్వీనర్లు,కార్యకర్తలు,ముఖ్య నాయకులు కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో జరిగిన పొత్తులో భాగంగా తెలుగుదేశం,జన సేన, బిజెపి పొత్తు జరిగిన విషయం తెలిసిందే అన్నారు. పొత్తులో భాగంగా కొన్ని ప్రాంతాల్లో బిజెపి కి సీట్లు వచ్చినవిషయం తెలిసి ందే అన్నారు. నంద్యాల అసెంబ్లీ టికెట్టు విషయంలో చివరివరకు పోరాడామని అన్నారు. అప్పటికే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించడం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ముగ్గురు మైనార్టీలను ప్రకటించడంతో నంద్యాల లో ఆ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని అధిష్టానం ఆదిసించిందని అన్నారు. నంద్యాల లో బిజెపి పార్టీ అధిష్టానం మేరకు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పార్టీని బలోపేతం చేయడం అధిష్టానం గుర్తించిందని అన్నా రు. ఆయన సేవలను గుర్తించి అధిష్టానం నంద్యాల జిల్లా బిజెపి పార్లమెంట్ కో ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించింది అన్నారు. ఎన్నికలలో జిల్లాలోని పార్లమెంట్, ఏడు అసెంబ్లీ కన్వీనర్లు ,కార్యకర్తలు, ముఖ్యనాయకుల బాధ్యత అభిరుచి మదుపై వుంటుందని అన్నారు. నంద్యాలలో గతంలో అభిరుచి మధు బిజెపి పార్టీని నమ్ముకొని వున్నవిషయం అందరికీ తెలిసిందే. అభిరుచి మదు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పజెప్పింది. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేయడానికి పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి చేపట్టిన పథకాలను వివరించారు. ప్రస్తుతం నంద్యాల జిల్లా పార్లమెంట్ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టిన అభిరుచి మదు పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికీ బిజెపి చేపట్టిన పడకాలతో పా టు ,పార్టీ గుర్తును తెలియజేస్తూ ప్రచారాలు నిర్వహించాల్సి ఉంది. అలాగేపార్టీకండువాలువేసుకొనిఅభ్యర్థులప్రచారంలో పాల్గొంటారు.

# 50 వేల రూపాయల మించి నగదు తీసుకొని వెళితే సంబంధిత రశీదు, ఆధారాలు తప్పనిసరి

**- అనుమానాస్పద లావాదేవీలపై తనిఖీలు నిర్వహిస్తాం**

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**



**ఆంధ్రప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో 50 వేల రూపాయల మించి నగదు తీసుకొని వెళితే సంబంధిత రశీదు మరియు ఆధారాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వ్యాపార సంఘాలు, ట్రేడ్ యూనియన్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా 50 వేల రూపాయల మించి నగదు తీసుకొని వెళితే సంబంధిత రశీదు మరియు ఆధారాలు తప్పనిసరిగా ఉండాలని, ఎవరికి మినహాయింపు ఉండదని ఇందుకు వ్యాపార సంఘాలు, ట్రేడ్ యూనియన్లు అందరూ సహకరించాలని కోరారు. నగదుకు సంబంధించిన బిల్లులు, రిసిప్ట్ ఓచర్లు, పేమెంట్ ఓచర్లు సంబంధిత వివరాలన్నీ ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియామవళిలో భాగంగా 29 రకాల వస్తువులు అధిక సంఖ్యలో కొనుగోలు చేసి డిస్ట్రిబ్యూషన్ జరిగితే సంబంధిత వస్తువులను సీజ్ చేస్తామని కలెక్టర్ వివరించారు. 20 లక్షల వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు (సర్వీసెస్) తప్పనిసరిగా జిఎస్టి రిజిస్ట్రేషన్ తీసుకోవాలన్నారు. అలాగే 40 లక్షల వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు (గూడ్స్ పై) తప్పనిసరిగా జిఎస్టి రిజిస్ట్రేషన్ తీసుకోవాలన్నారు. వ్యాపార సంబంధిత నగదు రవాణా చేస్తే టాక్స్ ఇన్ వాయిస్, బిల్లు డెలివరీ, చలానా పేమెంట్ ఓచర్స్ అందుబాటులో ఉంచుకో వాలన్నారు. సరుకు రవాణా చేస్తే ట్యాక్స్ ఇన్వాయిస్, వ్యాలిడ్ ఈ వేబిల్ ఉండాలన్నారు. అధిక మొత్తంలో నగదు, లిక్కరు మరియు ఓటర్లను ప్రలోభ పర్చే సామాగ్రి అక్రమ తరలిం పుపై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందన్నారు. ఈ అంశానికి సంబందించి ఐ.టి., జి.ఎస్.టి., పోలీస్, ఎక్సైజ్ తదితర 22 ఎన్ఫో ర్సుమెంట్ ఏజన్సీలు నిరం తరం పనిచేస్తున్నాయని కలెక్టర్ వివరించారు. బ్యాంకు ఖాతాల ద్వారా అనుమా నాస్పద, అధిక మొత్తంలో జరిగే లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు ఆదాయపు పన్ను శాఖకు అందచేయాలన్నారు.

## వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడం మహాభాగ్యం

**- మూడు నెలలు మజ్జిగ,ఆరెంజ్ జూస్ పంపిణీ**

**- 4 వార్డ్ కౌన్సిలర్ తబ్రేజ్ జన్మదిన వేడుకలు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 01:** వేసవికాలం లో ప్రజలకు మజ్జిగ,ఆరెంజ్ జూస్ అందించడం మహాభాగ్యం భావిస్తున్నానని 4 వార్డ్ కౌన్సిలర్ తబ్రెజ్ పేర్కొన్నారు. తబ్రేజ్ పుట్టినరోజు సందర్భంగా అయాన్ ఫౌండేషన్ అధ్వర్యంలో పార్క్ రోడ్డులో చలివెంద్రం ఏర్పాటుచేసి మజ్జిగ,ఆరెంజ్ జూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్, పుట్టినరోజు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు చల్లని దాహార్తి తీర్చుడం మహాభాగ్యం భావిస్తున్నానని అన్నారు. వేసవి కాలంలో ఎందరో బాటసారులు వ్యాపార,ఇతర పనుల కోసం నంద్యాలకు వస్తుంటారని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా వేసవికాలం లో మూడు నెలల పాటు మంచి నీళ్ళు,మజ్జిగ, ఆరెంజ్ జూస్ అందిస్తున్నారు. రాష్ట్రంలో రోజు,రోజుకు ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా చలివెంద్రలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తోచిన సహాయం చేస్తే అల్లా దీవెనలు లభిస్తాయని అన్నారు. వార్డు ప్రజల ఆదరాభిమానాలతో రాజకీయ పదవి లభించిందని,నా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ పేరు,పేరు న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త,కో ఆప్షన్ మెంబర్ పడకండ్లసుబ్రమణ్యం,చెంచుగారి వేణుగోపాల్,సమ్మద్,సురేష్, సుమ శ్రీ రవి, షాహిన్ షా, గౌండా రసూల్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో వైసీపీకి షాక్...

**- 15వ వార్డు నుంచి భారీగా టిడిపిలో చేరిన యువత**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,ఏప్రిల్ 01:** నంద్యాల టౌన్ 15వ వార్డు లోని గోపాల్ నగర్ , రెవెన్యూ క్వార్టర్స్ , సుందరయ్య నగర్ లో నుంచి రాజు , శ్రీనివాసులు , రమేష్ మరియు వారి మిత్ర బృందం దాదాపు 100 మంది పైగా ఈరోజు కందాల వేణుగోపాల్, ఎబినేజర్ , నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఏవిఆర్ ప్రసాద్ , తులసి రెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఈరోజు భారీ ఎత్తున యువత తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ లో యువతకు అది చేస్తాం ఇది చేస్తాం ఉపాధి కల్పిస్తాం ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నో గొప్పలు చెప్పినటువంటి ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న యువతకు ఏమీ చేయకపోవడంతో నిస్సహాయ స్థితిలో వారు వైసిపి పార్టీని నమ్ముకోకుండా 2024లో టిడిపి గెలుస్తుంది చంద్రబాబు నాయుడు యువతకు ఒక దారి చూపుతారు. చంద్రబాబు నాయుడు యువతకు ఒక భరోసా కల్పిస్తాడు అనే ఉద్దేశంతో సోమవారం భారీ ఎత్తున యువత 15వ వార్డు నుంచి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే గిరినాథ్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ తీసుకొని రావాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

